# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం 21 , జూన్ 2024 పేజీలు : 04


## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



ప్రజాపక్షం/మిర్యాలగూడ : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆల్బెండజోల్ మాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, పీహెచ్‌సీ వైద్యాధికారులు మోయిది,నిపుణ్, సంజయ్, సీహెచ్‌వో వెంకయ్య, హెచ్ఈవో ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలు నీటుగా జరపడంలో కేంద్ర సర్కార్ వైఫల్యం

**అవినీతి రహిత ప్రజాపాలన అందించే దిశగా రేవంత్ సర్కార్**
**సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : నీట్ పరీక్షలను నీటుగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో డిహెచ్పిఎస్ శిక్షణ శిబిరాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నీటి పరీక్షల నిర్వహణలో భారీగా అవినీతి చోటు చేసుకుందని వివరించారు. పత్రం లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హర్యానాలో నీటి పరీక్ష రాసిన ఆరుగురికి 720 మార్కులు ఎలా వచ్చాయో విచారణ చేయాలన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చేస్తున్న పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల హామీలను అమలు చేయడానికి రేవంత్ సర్కార్ కంకణ బద్ధులై పని చేయాలని సూచించారు. ప్రజలు కోరుకుంటున్న ప్రజాస్వామ్య పాలన అందించాల్సిన బాధ్యత రేవంత్ ప్రభుత్వంపై ఉందన్నారు. వారానికి రెండు రోజులు నిర్వహించే ప్రజాదర్బార్లో అధికారులు కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా హాజరై ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరించడం వల్లే ప్రజా దర్బార్ ప్రాముఖ్యత నెరవేరుతుందని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రచ్చబండ కార్యక్రమాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడం వల్లే నేటికీ ఆయన ప్రజల హృదయాల్లో ఉన్నారని వివరించారు అందరికీ ఇండ్లు అందరికీ పెన్షన్లు ప్రజల సమస్యలు నేరుగా వినడం వల్లనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ఇలాంటి పథకాలు తీసుకు రాగలిగాడని వివరించారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగా కాకుండా సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అందరికీ అపాయింట్మెంట్ వారి సమస్యల విని పరిష్కరించడమే పారదర్శక పాలన అవుతుందన్నారు. ప్రజల కోరకు ప్రజల మధ్యన ప్రజాప్రతినిధులు ఉండి పని చేయడమే ప్రజాపాలనకు నిజమైన అర్థం ఉంటుందన్నారు. ధరణి లోపాలపై రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతి రహిత ప్రజాపాలన అందించే దిశగా రేవంత్ సర్కార్ అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నరసింహ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోట ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్‌పి

ప్రజాపక్షం/ నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేసి,సిబ్బంది పని తీరు, వారి సమస్యలపై ఆరా తీశారు.సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ,స్టేషన్ కేసుల స్థితిగతులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. జిల్లాలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్పి డి ఎస్ పి రమేష్,డిఎస్పి శివరాం రెడ్డి, సిఐ లు సత్యనారాయణ, డేనియల్ కుమార్, రాఘవరావు, ఎస్సైలు నాగరాజు, సందీప్ రెడ్డి, శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌లను పంపిణి చేసిన ఎంఎల్ఏ



ప్రజాపక్షం/దేవరకొండ : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని తూర్పుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్‌లను దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల, వైద్య ఆరోగ్యశాఖ బృందం ఎంఎల్‌ఏను శాలువాతో సత్కరించారు. నులిపురుగుల నివారణకు ఆరోగ్యశాఖ పకడ్బందీగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జాన్‌యాదవ్, జెడ్పటిసి అరుణసురేష్, డిప్యూటి హెచ్‌ఎం హెచ్‌వో కృష్ణకుమారి, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయ, రాంసింగ్, హరికృష్ణ, నాయకులు దయానంద్, వెంకటయ్య, సురేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : మండలంలోని కొరటికల్ శంభులింగేశ్వర ఆలయంలో చేపడుతున్న పునర్నిర్మాణ పనులలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గురువారం వచ్చాక పూజ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్లు, పల్లెర్ల , పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ లను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి ముద్దసాని సిద్ధులు గౌడ్, మండల నాయకులు జె నాగేష్, పి మల్లేష్ గౌడ్, తండ శ్రీశైలం గౌడ్, అబ్బసాయిలు పాల్గొన్నారు.

## నాటకాలకు చిన్నపట్టాభిదాసు చేసిన కృషి ఎనలేనిది



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** రంగస్థల సీనియర్ నటుడు పొత్తూరు చిన్నపట్టాభిదాసు పద్య, సాంఘీక నాటికలకు చేసిన కృషి ఎనలేనిదని తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ధర్మోరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం చిన్నపట్టాభిదాసు సంతాప సభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షుడు బోయినపల్లి భుజంగరావు, కంబాల శ్రీనివాస్, గిలకత్తుల పుల్లయ్య, రంగ నాయకులు, లక్ష్మీ నారాయణ, పులి కృష్ణమూర్తిశర్మ, పుల్లాభట్ల లక్ష్మీ నారాయణశర్మ, పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అంగన్‌వాడి టీచర్లకు ప్రీస్కూల్ విద్యాబోధనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీడీపీవో మమత తెలిపారు. పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడార. ప్రాజెక్టు పరిధిలోని 35 మంది టీచర్సను ఒక బ్యాచ్ చొప్పున మొత్తం ఆరు బ్యాచ్‌లను ఏర్పాటు చేసుకోని ప్రతి బ్యాచ్‌కు మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్‌గా సీడీపీవో మమత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన ప్రాధమిక కరిక్యులంపై, జాతీయ నూతన విద్యావిధానంపై అంగన్‌వాడిలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగమణి, రేవతి,పద్మ, రాధిక, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమాబేగం, సుశీల, డీపీఏ సైదమ్మ, కవిత, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ప్రాథమిక పాఠశాల శాంతినగర్ నందు హెచ్‌ఎం అనసూర్య అధ్యక్షతన లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 119 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వలన పిల్లల్లో రక్తహీనత తగ్గి మెరుగైన పోషణం పెరగడం,మెరుగైన శారీరక అభివృద్ధి చురుకుదనం ఆరోగ్యవంత మైన పౌరులుగా తయారు అవుతారన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మసీదాభేగం,ఆశా కార్యకర్త కొదమ గంగ్ల రాజ్యం,క్లబ్ కార్యదర్శి జిలకర రామ స్వామి, క్లబ్ సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి,చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

## వెల్లంకిలో పంట నమోదు, పర్యవేక్షణ

**ప్రజాపక్షం/రామన్నపేట :** పంటనమోదు పర్యవేక్షణలో భాగంగా ఏవో పద్మజ వెల్లంకి గ్రామాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. నారు మడిని 10నుంచి 12 రోజుల వ్యవధిలో మూడు దఫాలు దమ్ము చేసి చదును చేయాన్నారు. నీరు పెట్టడానికి వీలుగా కాలి బాటలు తీయాలని, దీని వల్ల గాలి బాగా తగిలి దోమపోటు ఉధృతి తగ్గుతుందన్నారు. నారు మడిలో కాండం తొలుచు పురుగు, తల్లి పురుగులు, గుడ్ల గుంపు కనిపించినప్పుడు వేప నూనెను 5మిలీ ఒక లీటర్‌కు చొప్పున పిచికారి చేయాలని పలు సూచనలుచేశారు. కార్యక్రమంలో ఏఈవో కృష్ణ, రైతులు ఎల్లయ్య, గణేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిని సన్మానించిన పత్రికా విలేకరులు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్రికా విలేకరులు గురువారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి, బొకే ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ మాట్లాడుతూ పత్రికా విలేకరులు కుటుంబాలకు ఆసరాగా ఉంటామని, హెల్త్ ఇన్యూరెన్స్ పాలసీలను రెన్యువల్ చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు వచ్చేలా చూడాలని ఈ సందర్భంగా ఎంపిపిని పత్రికా మిత్రులు కొరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాము, ఉపాధ్యక్షులు ముత్యాలు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి మొహినొద్దీన్, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, కార్తిక్, మహేందర్, ఖదీర్, సేవానాయక్, గిరిగౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వాగునుండి తరలిస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలి...



**ప్రజాపక్షం/గుండాల :** యాద్రాది భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలోని బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామ రైతులు కోరుతున్నారు. వాగు నుండి ఇసుకను అనుమతులకు లోబడి తరలించాల్సి ఉండగా ఇష్టానుసారంగా ఇసుకను తోడి ఇసుక రవాణా చేయడంతో భూగర్భ జలాలు అడుగంటి రైతులకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో ఎటు పాలుపోలేని పరిస్థితి నేలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలలో ఇసుకను వాగు నుండి అక్రమంగా తరలిస్తు వేరు చోట డంపు చేస్తున్నారని అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకున్న వారిపై ట్రాక్టర్లను ఎక్కిస్తామని హెచ్చరిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను గ్రామం నుండి తరలిస్తుండడంతో గ్రామంలోని రోడ్డు పాడాయ్యాయని, ఇసుక ట్రాక్టర్లు అధిక వేగంతో ప్రయాణించడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తక్షనమే వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోని భూగర్భ జలాలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా బ్రాంచీలను నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అన్నారు. అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యను వ్యాపారమే లక్ష్యంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టుకోచ్చి యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. విద్యాసంస్థల్లో కనీస వసతులు కల్పించకుండా ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్, ఐఐటీ, జెఈఈ అంటు ఆకర్షణీయమైన పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి



లక్షల్లో బలవంతపు ఫీజులు వసూళ్లు చేస్తున్నారని చెప్పారు. జీవో నెంబర్ 1ని తుంగలోతొక్కి యాజమాన్యాలు పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం, షూ, బెల్టులు, టై, బ్యాగులు తమ వద్దనే కొనుగోలు చేయాలనే నిబంధనలు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన విద్యాశాఖ అధికారులు ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వినయ్ కుమార్, ఎస్ నవీన్, ఉదయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## దామన్నకు రఘువీర్‌రెడ్డి ధన్యవాదాల



### సూర్యాపేట సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని హామీ

**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసి 70వేల ఓట్ల మెజార్టీ అందించిన మాజీ మంత్రి, సీనియర్ పిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇరువురు కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి రఘువీర్ రెడ్డి మాట్లాడారు. దీనికి ముందు సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న సమస్యలను దామోదర్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ సమస్యలను రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరమయ్యేలా చూస్తానన్నారు. తన ఎంపి కోట నిధుల్లో అత్యధికంగా సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తానన్నారు. ఈ సమావేశంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే నులి పురుగుల నివారణ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** వ్యక్తిగత పరిశుభ్రతతోనే నులి పురుగుల నివారణ సాధ్యమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం మండలంలోని బాలెంల గ్రామంలో ప్రభుత్వ గురుకుల కళాశాలలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నట్టల నివారణ మందులు వేసుకుంటే నట్టలు చనిపోయి రక్తహీనత, మానసిక శారీరక ఎదుగుదల పెరుగుతుందన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనకు వెళ్లవద్దని, మురుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. కళాశాల వంటమనుషులు విద్యార్థులకు సుచి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్‌పిటిసి జీడి భిక్షం, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పి వెంకట రమణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ, శమంతక మణి, మెడిల్ అధికారి డాక్టర్ స్రవంతి, డాక్టర్ మణి కంఠ, అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలో గురువారం సిఐ ధనుంజయగౌడ్, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పోలీస్ సిబ్బందితో కలిసి నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 16 మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా వాహనాలపై నెంబర్ రాయించుకోవాలని, ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని, లైసెన్స్, ఆర్‌సిలను తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహన యజమానులకు సూచించారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం



**ప్రజాపక్షం/రామన్నపేట :** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఇంద్రపాలనగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సయ్య విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో నులి పురుగుల నిర్మూలన కోసం 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మునిపంపుల వైద్యాధికారి డాక్టర్ అశ్వినికుమార్, హెచ్‌ఈవో గోపాల్, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, ఏఎన్‌ఎం అరుంధతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్ డిమాండ్ చేశారు. గురువారం రాజీవ్ చౌరస్తా వద్ద ప్రధానమంత్రి మోడి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే ప్రశ్నాపత్రం లీక్ కావడంతో కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇందుకు కారణమైన వారిని వెంటనే శిక్షించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, నాయకులు గౌస్, వెంకటేష్‌గౌడ్, ఇమ్రాన్, వినోద్, సంజీవ పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య



**ప్రజాపక్షం/సూర్యాపేట :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణం లోని 8వ వార్డు అక్కాలాయి గూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆర్ కె ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నోట్ బుక్స్, పెన్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని 8వ వార్డు అక్కాలాయి గూడెంలోని ప్రైమరీ స్కూలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా నోట్ బుక్స్ పెన్స్, పెన్సిల్స్ అందించడం జరిగిన్నారు. ప్రభుత్వ పాఠశాల అంటేనే నిరుపేద విద్యార్థులు ఉంటారని ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫాం మాత్రమే కాకుండా నోట్ బుక్స్, బ్యాగ్స్, సామగ్రి అందించాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ భారతి, ఉపాధ్యాయాలు మంజుల రవి, రవీందర్‌రెడ్డి, విద్యసాగర్‌రెడ్డి, నగేష్, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

## 22న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఈనెల 21న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఉన్నందున నల్లగొండ ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్మన్ బండా నరేందర్‌రెడి ఆదేశాల మేరకు 21 వ తేదీ నిర్వహించాల్సి ఉన్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 22 కు మార్చినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కారణ నిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు.జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు, జిల్లా అధికారులు ఈ నెల 22వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## నిండిన డ్రైనేజీలు పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/మాడుగులపల్లి : మాడుగులపల్లి మండల కేంద్రంలోని నాలుగవ వార్డ్ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నీరు పోకుండా గత రెండు వారాల క్రితం కట్టలు వేశారు . దీంతో ఎస్సీ కాలనీలో ఉన్న 50 ఇండ్ల ముందు ఉన్న డ్రైనేజీలు మొత్తం నిండి నీరు నిల్వ ఉండడంతో ఈగలు దోమలు విపరీతమైన చెడు దుర్వాసనలు వస్తున్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శి కి చెప్పిన ఇంతవరకు సమస్య పరిష్కారం చేయలేదని ఇప్పటికైనా పై అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## విద్యార్థుకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



ప్రజాపక్షం/నూతనకల్ : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపిపి భూరెడ్డి కళావతిసంజీవ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమామల్లారెడ్డి, మండల వైద్యాధికారి కిసర ఆశ్రీత, ఎంపిడిఓ సునీత, ఎంపిఓ శశికళ, ఎంఈఓ రాములు నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌కు సబ్ కలెక్టర్ స్థాయి



ప్రజాపక్షం/మిర్యాలగూడ : జిల్లాలోని మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌ను సబ్ కలెక్టర్ స్థాయికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్రంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ అనంతరం మిర్యాలగూడ,నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి జిల్లా చేయాలని ప్రజలు గత రెండు సంవత్సరాలుగా ఆందోళన చేశారు. అయితే జిల్లా మాత్రం సిద్ధించలేదు. రాష్ట్రంలో సుమారు 15 రెవెన్యూ డివిజన్లకు సబ్ కలెక్టర్ హోదా అధికారులను నియమించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో జారీ చేశారు. దీంతో జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లకు పరిపాలన సౌలభ్యానికి ఐఏఎస్ అధికారులను నియమించేందుకు రెవెన్యూ డివిజన్‌ను జనవరి 31, 1987 నుంచి జూన్ 30 1987 వరకు సబ్ కలెకటర్‌స్థాయి కలిగి ఉండే అప్పట్లో ఐఎఎస్ అధికారి బిపి. ఆచార్య సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.

## రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి శంకర్ అన్నారు. గురువారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకురాలు నిర్మలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుల మందులు, వ్యవసాయ పరికరాలు సబ్సిడిపై అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2లక్షల రుణమాఫిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరను ముందే ప్రకటించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్సును అమలు చేయాలన్నారు. అన్ని పంటలకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, నాయకులు సంజీవ, మధు, అశోక్ పాల్గొన్నారు.

## నులి పురుగుల నుండి రక్షణ పొందాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి : 19 సంవత్సరాల లోపు విద్యార్థులు అల్బెండాజోల్ మాత్రలు తీసుకోని నులి పురుగుల నుండి రక్షణ పొందాలని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, ఎంపిఓ భీమ్‌సింగ్ నాయక్‌లు అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ అల్బాడెండాజోల్ మాత్రలు వేసుకోని నులిపురుగుల నుండి రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నీలారాణి, డాక్టర్ లింగమూర్తి పాల్గొన్నారు.

## సమష్టిగా నులిపురుగులను అరికడదాం...



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : నులిపురుగులను సమిష్టిగా అందరూ కలిసి నిర్మూలిద్దామని కేజీబీవీ విద్యార్థులచే వైద్యులు ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్రీయ స్వస్థ సిబ్బంది , ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జలాల్పురం గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేశారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు పరిష్కారాలు వ్యక్తిగత ఆరోగ్య రక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే చౌటుప్పల్ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది డాక్టర్ ఏ దీపక్, నాజినీన్ కౌసర్, ఫార్మసిస్ట్ పద్మ, అరుంధతి, సుమతి, అనురాధ, ఆశాలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుప్త ఉమా ప్రేమ చందర్ రెడ్డి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పేదింటి బిడ్డకు వరం లాంటిదని మాట్లాడారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.

## వైజాగ్ కాలనీలో యువకుడి మృతదేహం లభ్యం...



ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా ఉమ్మడి చందంపేట మండలం వైజాగ్ కాలనీ సాగర్ బ్యాక్ వాటర్‌లో బుధవారం గల్లంతైన యువకుని మృత దేహం గురువారం గజ ఈతగాళ్ల సహాయంతో వెలికితీశారు. ఈ సందర్భంగా నేరేడుగొమ్ము ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండకు చెందిన మహమ్మద్ మునిబుద్దిన్(23) బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి సాగర్ బ్యాక్ వాటర్ చూసేందుకు వెళ్లి ఈత కొడుతున్న సమయంలో గల్లంతై తిరిగి రాలేదని సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాత్రి కావడంతో యువకుడి మృత దేహం లభ్యం కాలేదని తిరిగి గురువారం గజ ఈతగాళ్ళ సహాయంతో మునిబుద్దిన్ మృతదేహాన్ని వెలికి తీసినట్లు తెలిపారు. గత నెలలో కూడా సాగర్ బ్యాక్ వాటర్‌లో యువకుడు గల్లంతై మృతిచెందాడని ఈత రాకున్న నీటిలోపలికి వెళ్ళడంతో మృత్యువాత పడుతున్నారని అన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ అందజేత

ప్రజాపక్షం/చండూరు : జాతీయ నులిపులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చండూరు మున్సిపాలిటీలోని సన్ షైన్ హైస్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బ్లెస్సి విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ లను వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ బ్లెస్సి మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగులు రాకుండా సులభంగా నివారించి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్ లు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, సిహెచ్ఓ నర్సింహ్మా రావు, హెచ్‌వి వెంకట్ రమణ, ఏఎన్ఎం లు మహిబూబి, మంగమ్మ, వేదవతి, శివలక్ష్మి, ప్రిన్సిపాల్ రవికాంత్ పాల్గొన్నారు.

## జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేష్‌రెడ్డి



ప్రజాపక్షం/డిండి : రాజకీయ దిగ్గజం, మాజీ మంత్రి, మాజీ సిఎల్పి నేత కుందురూ జానారెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి హైదరాబాద్‌లోని జానారెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగ్గా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాజేష్‌రెడ్డితో ప్పాటు పిఏపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి జానారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని అందుకోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె నుండి పట్నం వరకు కాంగ్రెస్ జెండాలను ఎగరవేయాలని సూచించారు.

## పాల సెంటర్ చైర్మన్‌గా రామకృష్ణ



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలం కొల్లూరు పాల సెంటర్ చైర్మన్ గా గంగరాజు రామకృష్ణ డైరెక్టర్లుగా బండి పరమేష్ ఐలి కృష్ణ దార సురేష్ గ్యాదపాక శ్రీను గాజుల కొమరమ్మ అచ్చుని బిక్షపతి కమలమ్మ కాంబులు గురువారం పాల సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వారిని శాలువతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కోరుకుప్పల కిష్టయ్య మాజీ సర్పంచ్ శంకరయ్య,గాజుల దశరథ, మలికెర్జిన్ కోటగిరి శ్రీధర్ కొంతం శ్యామ్ యాదగిరి మధు గాజుల చంద్రయ్య కట్కూరి గోపి పరమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఉచితంగా ఇవ్వాలి




ప్రజాపక్షం/ఆలేరు : రైతన్ననికి ప్రస్తుత వ్యవసాయ సీజన్లో పత్తి వరి విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఉచితంగా సరఫరా చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం ఆలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలపై ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేయకపోవడం రైతు బీమా వరి ధాన్యం కు 500 బోనస్ ఇస్తామని నేటికి ఆచరణ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాబు డివిజన్ నాయకులు గోపాల్‌రెడ్డి, కొమురయ్య, వెంకటష్, మల్లయ్య నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని చదువుల్లో రాణించి తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వకుల, రాజు, ఉపేందర్, గాలయ్య, నర్సింహ, జంగయ్య, భగవంత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ‘ఫీజుల నియంత్రణ’ చట్టాన్ని అమలుపర్చాలి

### జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీతో విద్యనందించాలి

### వీరమళ్ళ కార్తీక్ గౌడ్



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు తీసుకుంటున్నా,సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు ‘చోద్యం‘ చూస్తున్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదు.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి... అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు..అదేవిధంగా జర్నలిస్టుల యొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చిట్టిమల్ల సంధ్యకు టిజిపిసెట్‌లో మొదటి ర్యాంక్



ప్రజాపక్షం/మోటకొండూర్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టి జి పీ సెట్ ఎంట్రన్స్ పరీక్షలో మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలులో నిరుపేద కుటుంబానికి చెందిన చిట్టిమల్ల సంధ్య రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించి అందరిని అబ్బుర పరిచింది. సంధ్య పాఠశాల దశ నుంచి ఆటలపై ఆసక్తి చూపుతూ వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో రాణించి అనేక పథకాలు సాధించారు. ప్రస్తుతం ఆలేరులోని వెంకట రమణ జూనియర్ కాలేజీ లో ఇంటర్ చదువుతున్న ఆమె ఇటీవల టి జి పీ సెట్ ప్రవేశ పరీక్షలో నైపుణ్యం చాటి మొదటి ర్యాంకు సాధించడం గొప్పవిషయం . భవిష్యత్తులో మంచి వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ, రాష్ట్ర దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ ఆటల్లో పథకాల సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టుగా తల్లిదండ్రులు ,గ్రామస్తులు తెలిపారు . గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆమె ఇలా రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.చిట్టిమల్ల సంధ్య అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ పూర్తి చేసి ఇంటర్ మిడియట్ ద్వితీయ సంవత్సరం వెంకటరమణ జూనియర్ కళాశాలతో పూర్తి చేసింది. ఆమె గతంలో అండర్ 14 విభాగంలో అండర్ 19 విభాగంలో కూడా ఫుట్బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి గా ఎన్నికైన సందర్భంగా భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి సంతకం రైతుల కోసం కిసాన్ సన్మానిది 2000 రూపాయలు 18 విడత చేశారని,18 రకాల పంటలకు మద్దతు ధర పెంచారని వారన్నారు. మండల శాఖ, కిసాన్ మోర్చా, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్య నాయక్, సురేష్, మాద్గుల యాదగిరి, బొడిగె శంకర్‌గౌడ్, తోటపల్లి వెంకటయ్య, వరికుప్పల శ్రీను, శంకర్‌నాయక్, బూడిద మల్లేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, సిద్దు, జయశంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో...



మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో, పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఎనలేని కృషి చేశారన్నారు. వారు ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల మధ్య జానా, ఉత్తమ్‌ల జన్మదిన వేడుకలు



మాజీ సీఎల్పీ నేత కుందూరు జనారెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో గాంధీపార్క్ స్కూల్‌లో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణి చేశారు. కార్యక్రమంలో పగిడి రామలింగయ్య, మెరుగు రోశయ్య, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, మల్గం రమేష్, ఖాదర్, అమృతం సత్యం, గోవిందరెడ్డి, దుర్గారావు , అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో...



రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావులు కౌన్సిలర్లతో కలసి కేక్‌కట్ చేసి మంత్రి ఉత్తమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### నేరేడుచర్లలో...



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్‌లు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, అమర వరపు లలితభరత్, షేక్ భాషా, నాయకులు చిన్న సీతారాంరెడ్డి,కుంకు శ్రీను, పాండునాయక్, శ్రీను, ఆదిరెడ్డి, ఖాదర్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### కోదాడలో...



మునగాల మండలంలోని ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమారెడ్డి 62వ జన్మదిన వేడుక సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ పందిరి కళావతి, పందిరి ఫౌండేషన్ చైర్మన్,కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి కేక్ కట్ చేశారు.వృద్ధులకు అన్నదానం, అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గతంలో మంత్రిగా,పిసిసి అధ్యక్షునిగా,ఎంపిగా కోదాడ, హుజూర్‌గర్ నియోజవర్గాలలోనే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ఉత్తమ్ అని, ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తమ్ అందరికి ఆదర్శమని,ఉత్తమ్‌పద్మావతి దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్‌బాబు,గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పనస నాగేశ్వరరావు,ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ,తాళ్లపాక సైదులు,వెంకన్న,ఆశ్రమ సిబ్బంది జ్యోతి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

### సూర్యాపేట టౌన్‌లో...



రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి, సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిల జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపి రఘువీర్ రెడ్డితో పాటు మాజీ మంత్రి,పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిలు హాజరయ్యారు. జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, చకిలం రాజేశ్వర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, మాజీ కౌన్సిలర్లు గండూరి రమేష్ పాల్గొన్నారు.